
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
8 నవంబర్ 2025
Follow :






జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు ఆశలు ఎవరిది? బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సర్వేలు చేస్తూ ప్రచారం ఊపిస్తున్నాయి. మంత్రి, పార్టీ పదవులు, టికెట్ల కోసం నాయకులు గట్టిగా కృషి చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఈ కీలక కూటమిలో ఎవరు ముందంటే? గ్రేటర్ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో మరో వారం రోజుల్లో జరిగే ఉప ఎన్నిక రాజకీయ వర్గాల్లో తీవ్ర సస్పెన్స్‌కు కారణమవుతోంది. బరిలో ఉన్న ప్రధాన పార్టీలు బయట ధీమా వ్యక్తం చేస్తూ, అంతర్గతంగా ప్రత్యర్థుల బలహీనతలపై చర్చిస్తున్నాయి. సర్వేల ఆధారంగా 'మా గెలుపు ఖాయం' అంటూ ప్రచారం చేసుకుంటున్నాయి. గెలిచినా తమ నాయకులకు మంత్రి, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రణాళికలు. బీఆర్ఎస్‌లో కేసీఆర్, కేటీఆర్ దగ్గర మార్కులు పెంచుకోవాలంటే ఈ ఎన్నిక కీలకం. పార్టీ పదవులు, టికెట్ల ఆశలతో నాయకులు పోరాడుతున్నారు. ఇప్పటి ప్రచారాన్ని భేరీజు వేసుకుని, వెనుకబడిన అంశాలు సరిచేస్తున్నారు. ఈ రాజకీయ డ్రామాలో ఎవరి విజయం కనిపిస్తుందో ఫలితాలు చెప్పాలి.

# గెలుపు ధీమా ఎవరిది వారిదే

## సర్వేలు × రియాలిటీ

- రోడ్ షోలు, డిజిటల్ బ్లిట్జ్ హైలైట్స్
- కేసీఆర్-కేటీఆర్ మార్కులు, మంత్రి సీట్ల ఆశలు
- హైదరాబాద్ పట్టణ రాజకీయాలకు కొత్త సంకేతం

**హైదరాబాద్, నవంబర్ 7 (జనం సాక్షి):**
గ్రేటర్ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం మరో వారం రోజుల్లో ఉప ఎన్నికల రంగస్థలంగా మారనుంది. ఈ హై-ప్రొఫైల్ స్థానం కోసం బరిలో ఉన్న అన్ని ప్రధాన పార్టీల్లోనూ గెలుపు మీద తీవ్రమైన సస్పెన్స్ నెలకొని ఉంది. బయటకు ఎవరికి వారు తమ గెలుపు గుర్రంపై ధీమా వ్యక్తం చేస్తూ బూరలు పూరిస్తున్నా, అంతర్గత సమావేశాల్లో మాత్రం ప్రత్యర్థుల ఎత్తులు, బలహీనతలపై లోతైన చర్చలు జరుగుతున్నాయి. 'వాళ్ల కంటే మనం ఎక్కడ బాగా ప్రచారం చేస్తున్నాం? ఎక్కడెక్కడ ముందున్నాం? ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నాం?' అనే ప్రశ్నలకు సమాధానాల కోసం పార్టీలు రకరకాల సర్వేలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటివరకు జరిగిన ప్రచార కార్యక్రమాలను భేరీజు వేసుకుని, బలాలను మరింత బలోపేతం చేసుకోవడంతోపాటు లోపాలను తక్షణమే సరిచేసుకుంటున్నాయి.

ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శిబిరాలు సర్వే ఫలితాలను ఆధారంగా చేసుకుని 'గెలుపు తమదే' అంటూ బహిరంగ ప్రచారంలో ధీమా కనబరుస్తున్నాయి. అయితే ఈ ఉప ఎన్నికల ఫలితాలు పార్టీల్లోని నాయకులకు పదవులు, భవిష్యత్ టికెట్ల ఆధారంగా మారబోతున్నాయనే అంశం మరింత ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవులు ఆశిస్తున్న సీనియర్ నాయకులు, నామినేటెడ్ పదవుల కోసం క్యూ కట్టిన ఆశావహులు ఈ ఎన్నికల్లో పార్టీని గెలిపించాలంటే తమ ప్రాణాలు పెట్టి కష్టపడుతున్నారు. రోడ్ షోలు, డోర్-టు-డోర్ ప్రచారం, సామాజిక మాధ్యమాల్లో డిజిటల్ బ్లిట్జ్ - అన్నీ ఒకేసారి సమర్థవంతంగా నడుపుతూ పార్టీ విజయానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు.
అదే తరహాలో బీఆర్ఎస్ శిబిరంలోనూ ఉద్విగ్నత ఎక్కువే. పార్టీ పదవుల కోసం ఆశలు పెట్టుకున్నవారు, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఆశిస్తున్న ఆశావాదులు కేసీఆర్ దగ్గర 'మంచి మార్కులు' సాధించాలంటే, కేటీఆర్ దగ్గర ఆదరణ పొందాలంటే ఈ ఉప ఎన్నికలో తమ సత్తా చాటాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. పార్టీ కార్యాలయాల్లో రాత్రింబవళ్లు సమావేశాలు, బూత్ లెవెల్ వర్కర్లతో సమన్వయం, ప్రత్యర్థుల ఓటు బ్యాంకుల్లో చీలికలు సృష్టించే టార్గెటెడ్ క్యాంపెయిన్ - అన్నీ ఒకేసారి జరుగుతున్నాయి. ఈ రెండు పార్టీల మధ్య జరుగుతున్న ఈ రాజకీయ యుద్ధంలో ఎవరి ఆశలు నెరవేరతాయో, ఎవరి వ్యూహాలు ఫలిస్తాయో ఫలితాలు చెప్పాలి.

# ఎన్ఎండీసీ 2.0 యుగానికి నాంది

**'ట్రాన్స్ఫర్మేషన్, ఇన్నోవేషన్ డిపార్ట్‌మెంట్' ఘనంగా పూర్తి**



భారతదేశంలో అతిపెద్ద ఇనుప ఖనిజ ఉత్పత్తిదారు అయిన ఎన్ఎండీసీ లిమిటెడ్.. ప్రత్యేక విభాగం అయిన ట్రాన్స్ఫర్మేషన్, ఇన్నోవేషన్ డిపార్ట్‌మెంట్ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు జరుపుకుంటోంది. వ్యూహాత్మక ప్రాజెక్టులను వేగవంతం చేయడం, ఆవిష్కరణ సంస్కృతిని పెంపొందించడం, వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక దృశ్యంలో అనుకూలతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం పన్నెండు నెలల్లోనే, ఈ విభాగం ఒక చోదక శక్తిగా మారింది.

➤ మెయిన్‌లో..

# ఇదేమి బరితెగింపు...

- స్టేటస్కో ముసుగులో పెట్రేగిపోతున్న బిల్డర్
- అధికారులూ... భవనాన్ని మూస్తారా బాధ్యతల నుండి తప్పుకుంటారా... 'జనంకోసం' కసిరెడ్డి డిమాండ్



# చెరువును కాపాడారు.. వరద ముప్పు తప్పించారు

- భవిష్యత్తుకు బాటలు వేస్తున్న హైడ్రాకు ధన్యవాదాలు
- హైడ్రాకు బాసటగా ర్యాలీలు నిర్వహించిన ప్రజలు




➤ మెయిన్‌లో..



# సైబర్ నేరాల పట్ల నైపుణ్యం పెంచుకోవాలి

**పోలీసులకు ఒకరోజు శిక్షణ : వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి**

సైబర్ క్రైమ్. సిడిఆర్ అనాలిసిస్‌పై వికారాబాద్ జిల్లా పోలీసులకు ఒకరోజు వర్క్‌షాప్. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి నిర్వహించారు. వికారాబాద్ జిల్లా పోలీసులకు సైబర్ క్రైమ్, కాల్ డేటా రికార్డు (సి డి ఆర్) అనాలిసిస్‌పై జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో (డిటిసి) నిపుణులతో ఒకరోజు ప్రత్యేక వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది.

## ఫ్రాడ్స్ నివారణకు రంగంలోకి సిడిటిఐ



**ఉప్పల్ నవంబర్ 07 (జనంసాక్షి) :** రామంతపూర్ లో ఏటీఎం డిజిటల్ పేమెంట్ ఫ్రాడ్స్ నివారణ కోసం రామం తాపూర్లోని సిడిటిఐ రంగంలోకి దిగింది. డాక్టర్ సువర్ణ ప్రకాశ్, డాక్టర్ శ్రీరామ్ తదితరులు కలిసి ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లుగా తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు కాల్ చేసి, ఎలాంటి సమాచారం అడిగినా..? ఇవ్వొద్దని సూచించారు.

### మోడల్ స్కూల్ విద్యార్థులకు

## మధ్యాహ్న భోజనంలో గుడ్డు ఇవ్వాలి

### స్కూల్ చైర్మన్ భ్రమరాంబ



**వికారాబాద్ నవంబర్ 7, (జనంసాక్షి):** బంట్వారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తో స్కూల్ చైర్మన్ మరియు గ్రామస్తులు కలిసి పలు అంశాలపై చర్చించి పాఠశాలలో కొన్ని నిబంధనలు పాటించాలని సూచించారు, మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు ఉడికించిన కోడిగుడ్లు పెట్టాలని సంవత్సరకాలం నుండి పెట్టడం లేదని విద్యార్థులకు కచ్చితంగా ఉడికిన కోడిగుడ్లు పెట్టేలా చూడాలన్నారు, పేరెంట్స్ మీటింగ్ మరియు పాఠశాలలో ఎలాంటి అకేషన్స్ ఉన్న సమాచారం అందడంలేదని ఇకపై కచ్చితంగా సమాచారం ఇవ్వాలని, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉండకపోవడానికి కారణం ఏంటని, ఇకపై మూత్రశాలలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు ఎవరు కూడా సెల్ ఫోన్స్ పాఠశాలలోకి తీసుకురాకుండా చెక్ చేయించి పాఠశాల లోపలికి అనుమతించాలని, విద్యార్థులకు అవసరం ఉన్నప్పుడు బోనఫైడ్ మరియు తదితర సమస్యల్లు ఎదురైనప్పుడు ప్రిన్సిపల్ అందుబాటులో ఉండి విద్యార్థులకు సహకరించాలని, గతంలో చాలామంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇలాంటి సమస్యలు మళ్లీ పునరావృతం కావద్దన్నారు.

## స్వయం ఉపాధి రంగాల్లో యువత రాణించాలి

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి
- ఇబ్రహీంపట్నంలో నూతన స్పైసీ అరోమా రెస్టారెంట్ ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 07(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన స్పైసి ఆరోమా రెస్టారెంట్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని స్వశక్తితో ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు విజయ్ కుమార్ ను అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, పాల్గొన్నారు.



# ఉప్పల్ చౌరస్తాలో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థుల వందేమాతరం గీతం

- వందేమాతర గీతం రచించింది 150 ఏండ్లు అయిన సందర్భంగా
- పోలీసులు ,విద్యార్థులు, వాహనదారులతో కలిపి వందేమాతర గీతం ఆలాపన



**ఉప్పల్ నవంబర్ 07 (జనంసాక్షి):** వందే మాతర గీతం రచించి 150 ఏళ్లు ఐన సందర్భంగా రాచకొండ కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీ. సుధీర్ బాబు, సూచనల మేరకు రాచకొండ ట్రాఫిక్ పోలీస్ లు ఉప్పల్ రింగ్ రోడ్ జంక్షన్ లో ట్రాఫిక్ సిబ్బంది మరియు విద్యార్థులతో కార్యక్రామాన్ని నిర్వహించిన పోలీసు వారు.ఈ కార్యక్రమం డీసీపీ ట్రాఫిక్ డి శ్రీనివాస్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీపీ శ్రీమతి లక్ష్మి, ఏసీపీ ట్రాఫిక్ ఎంవీ శ్రీనివాస్. ఇన్స్పెక్టర్ ఉప్పల్ ట్రాఫిక్ నాగరాజు, ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ మధు, ఉప్పల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ మరియు పెద్ద ఎత్తున పాల్గొన్న లిటిల్ ఫ్లవర్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వందే మాతర గీత ఆలపిస్తున్నంత సేపు వాహనదారులందరూ తమ తమ వాహనాలను నిలిపి వందే మాతర గీతం ఆలపించి తమ గౌరవాన్ని చాటి చెప్పారు.డీసీపీ ట్రాఫిక్ డి. శ్రీనివాస్ మాట్లాడుతూ శతాబ్దన్నర క్రితం, ఒక గొప్ప బెంగాలీ కవి శ్రీ బంకిం చంద్ర ఛటర్జీ గారి గుండెలోంచి ఉద్భవించిన రెండంటే రెండు పదాలు, ఈ భారత జాతి విముక్తికి మహా మంత్రంగా మారాయి. ఆ మంత్రమే... "వందే మాతరం!" అని ఆయన అన్నారు. శతాబ్దన్నర క్రితం, ఒక గొప్ప బెంగాలీ కవి శ్రీ బంకిం చంద్ర ఛటర్జీ గారి గుండెలోంచి ఉద్భవించిన రెండంటే రెండు పదాలు, ఈ భారత జాతి విముక్తికి మహా మంత్రంగా మారాయి. ఆ మంత్రమే... "వందే మాతరం అని ఆయన కొనియాడారు. ఈ రోజు, మనం కేవలం ఒక పాట యొక్క వార్షికోత్సవాన్ని జరుపుకోవడం లేదు. అని 150 సంవత్సరాల ఆత్మగౌరవాన్ని, 150 సంవత్సరాల అజేయమైన స్వాతంత్ర్య స్ఫూర్తిని, మరియు మాతృభూమిపై చెక్కుచెదరని భక్తి యొక్క వారసత్వాన్ని స్మరించుకుంటున్నాము.అని ఈ గీతం మట్టిని, నీటిని, పంట పొలాలను, ప్రజలను.మొత్తంగా దేశాన్నే దైవంగా భావించే ఒక తాత్వికతకు పునాది వేసింది.అని 150 ఏళ్లుగా ఈ దేశ ప్రజల గుండెల్లో మారుమోగుతున్న ఆ స్ఫూర్తి యొక్క ప్రాముఖ్యతను వివరించారు.బంకిం చంద్ర చటర్జీ గారు వందే మాతరం గీతం భారతమాత యొక్క దివ్య రూపాన్ని ప్రజల కళ్లకు చూపించారు. మన భౌగోళిక ప్రాంతాన్ని కేవలం గీతలుగా చూడకుండా, తల్లిగా, శక్తి స్వరూపిణిగా పూజించేలా చేసింది.అని ఆయన తెలియజేశారు. స్వాతంత్ర్య సమరంలో, వందే మాతరం అనే నినాదం ఒక నిప్పు రవ్వ లాంటిది. ఆ నిప్పు రవ్వ. నిద్రాణంగా ఉన్న దేశభక్తిని లేపి, కోట్ల మంది భారతీయులను ఏకం చేసి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించింది.అని ఉరికొయ్యల వద్ద కూడా మన బిడ్డలు ఈ మంత్రమే పలికారు అన్నారు.వందే మాతరం ఏ ఒక్క మతం కోసమో, ప్రాంతం కోసమో రాసిన గీతం కాదు. ఇది సమస్త భారతీయుల ఐక్యతకు పతాకం. ఉత్తరాది నుండి దక్షిణాది వరకు, తూర్పు నుండి పడమర వరకు. భాష, కులం, మతం ఏదైనా సరే, ఈ గీతం పలికినప్పుడు మనమంతా ఒకే మాతృమూర్తి బిడ్డలము అనే భావన కలుగుతుంది. భిన్నత్వంలో ఏకత్వం అనే మన సిద్ధాంతానికి అసలైన నిర్వచనం ఈ గీతం.అని ఆయన వందేమాతరం యొక్క కీర్తిని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు యువతకు వాహనదారులకు పిలుపు 150 ఏళ్లు గడిచినా, వందే మాతరం నేటికీ మన శ్వాసలో, మన హృదయ స్పందనలో జీవించి ఉంది. దేశం స్వేచ్ఛ పొందింది. కానీ, మన కర్తవ్యం ఇంకా ముగియలేదు. భారత మాతకు నమస్కరిస్తున్నాను అని పలకడం అంటే కేవలం నోటి మాట కాదుబీ అది దేశం పట్ల అంకితభావం, క్రమశిక్షణ కర్తవ్యాన్ని పాటించడానికి మనం తీసుకున్న ప్రతిజ్ఞ. ఆ ప్రతిజ్ఞను మనమందరం నిలబెట్టుకుందాం అని వాహనదారులను కలిపి అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు వాహనదారులు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించడాన్నిస్ఫూర్తి నిచ్చిన రాచకొండ కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీ. సుధీర్ బాబు, ఐపీఎస్ ని అభినందిస్తూ తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

### కార్మికుల హక్కుల మహా గర్జనను

## విజయవంతం చేయాలి : యాదగిరి



**ఓయూ నవంబర్ 07 (జనంసాక్షి):** ఈనెల 27వ తేదీన ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ కార్మిక సమైక్య ఆధ్వర్యంలో 'చలో ఇందిరాపార్క్ కార్మికుల హక్కుల మహా గర్జన'ను విజయవంతం చేయాలని తెలంగాణ కార్మిక సమైక్య నాయకులు పిలుపునిచ్చారు. ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద మహా గర్జనకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో 80 శాతం మంది కార్మికులు ఉన్నారని, వారి హక్కుల సాధనకై ఈ మహా గర్జన చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఓయూకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**ఓయూ నవంబర్ 07 (జనంసాక్షి) :** ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. గత నెల యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం వెయ్యి కోట్లు విడుదల చేస్తానని హామీ ఇచ్చారని, ఆ నిధులు విడుదల చేస్తేనే యూనివర్సిటీలో అడుగు పెట్టాలని వారు హెచ్చరించారు. ఈ మేరకు వారు యూనివర్సిటీలో కరపత్రాలను విడుదల చేశారు.

## మాదకద్రవ్యాలు లేని జగద్గిరిగుట్టను నిర్మిద్దాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

### మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా కరపత్రాల విడుదల

**కుత్బుల్లాపూర్ నవంబర్ 7 (జనంసాక్షి):** విచ్చలవిడిగా మాదకద్రవ్యాలను వినియోగిస్తూ నేరాలకు పాల్పడుతున్న యువతకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర అభిప్రాయపడ్డారు. శుక్రవారం జగద్గిరిగుట్టలో మారకద్రవ్యాల నిర్మూలన చేపట్టి డ్రగ్ రహిత డివిజన్ గా నిర్మించాలని కోరుతూ సిపిఐ కార్యాలయం వద్ద కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమేష్, కుత్బుల్లాపూర్ కార్యదర్శి స్వామి, సీనియర్ సిపిఐ నాయకులు ఏఎస్ రత్నములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ తదితర మారకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నాయని అన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడి మత్తులో నేరాలకు పాల్పడి వారి జీవితాన్ని నాశనం చేసుకోవడమే కాకుండా ఎదుటివారి జీవితాలను ప్రభావితం చేసే పరిస్థితి నెలకొంది అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అన్ని బస్తీ కమిటీల సభ్యులు, స్థానిక ప్రజలు గంజాయి కి వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈనెల 11వ తేదీన పార్టీలకతీతంగా జగద్గిరిగుట్టలో సమావేశం ఏర్పాటు చేసి మారకద్రవ్యాల వలన నష్టాలు యువత వాటి బారిన పడకుండా కాపాడుకోవాల్సిన పద్ధతులను అవగాహన కల్పించడానికి సమావేశం ఏర్పాటు చచేరున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, బాబు, ఏ ఐ టి యు సి కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ కోశాధికారి సదానందం, దుర్గయ్య, కే వెంకటేష్, సహదేవరెడ్డి, యువజన నాయకులు కీర్తి, జంబు, చంద్రకాంత్, నారాయణ మేస్త్రి, ఇమామ్, మైనారిటీ నాయకులు హమీద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వందే మాతరం 150 ఏళ్ల సంబరాలు

నిజాంపేట్ నవంబర్ 7 (జనంసాక్షి): స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖమైన నినాదంగా మారి యావద్భారత ప్రజానీకాన్ని ఉద్యమంలోకి ఉరికించిన వందే మాతరం గేయం రూపొంది 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని ఉత్సవంగా జరుపుకోవాలని కేంద్ర మంత్రివర్గ నిర్ణయం, భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చింది ఈ మేరకు, శుక్రవారం ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందే మాతరం 150 ఏళ్ల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7వ తేదీన వందే మాతరం గేయాన్ని రచించారని, దానిని రవీంద్రనాథ్ టాగూర్ స్వరపరిచి 1896లో మొదటిసారిగా పాడారని, 1905 బెంగాల్ విభజన సమయానికి ఈ గేయం పరేడ్ సాంగ్ గా పేరొందిందని, 1950లో జాతీయ గేయం హోదా దక్కిందని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రం సహా దేశమంతా ఈ గేయాన్ని బిపిన్ చంద్ర పాల్ విస్తరింపజేశారు. జాతీయవాదం, ఐక్యత, బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో ఈ గీతం ఉత్తేజపరిచే నినాదంగా మారడంతో బ్రిటిష్ ప్రభుత్వం దీనిని నిషేధించింది. ఆనంద మఠం నవలలో భాగమైన ఈ వందే మాతరం గేయం ఎన్ని నిషేధాలకు, మార్పులకు గురైనా, అవన్నీ తాత్కాలికమే.



స్వాతంత్ర్యం కోసం నిరసన తెలిపే ప్రతి గొంతుకకూ ఊపిరినిచ్చింది వందేమాతరం గేయం అని వక్తలు కొనియాడారు. ముందుగా భరతమాత, బంకించంద్ర ఛటర్జీ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి, వందేమాతరం గేయం ఫోటోను పూలతో అలంకరించి, సామూహిక వందే మాతరం గేయం ఆలపించిన అనంతరం అందరి చేత స్వదేశీ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులతో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు, ఎన్ చెన్నయ్య, రచ్చ చక్రధర్, కె ప్రసన్న భారతి, నవీన్ చంద్ర, చంద్ర సేనా రెడ్డి, టి కల్పనా కుమారి, సత్యనారాయణ, జి శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ సంపత్ కుమార్



తాండూరు నవంబర్ 7(జనంసాక్షి): నూతన వధూవరులను డాక్టర్ సంపత్ కుమార్ ఆశీర్వదించారు. శుక్రవారం తాండూర్ పట్టణంలో ని వివిధ కళ్యాణ మండపంలో జరిగిన పలు వివాహ శుభకార్యాలలో డాక్టర్ సంపత్ కుమార్ కర్ణం పురుషోత్తంరావు పట్లోళ్ల నర్సింలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మంకాల రాఘవేందర్, వడ్డే శ్రీనివాస్, తర్లపల్లి భాను, అమ్రేష్ ముదిరాజ్, వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పేదవారి సొంతింటి కల నెరవేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్



శామీర్ పేట్ (జనంసాక్షి): మూడు చింతలపల్లి మున్సి పాలిటి కేశవరంలో మహమ్మద్ ఆసియా కి మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ళు పూర్తి కావడంతో చైర్మన్ నర్సింలు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మున్సిపల్ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ తో కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబం సొంత ఇంటిలో నివసించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని దానికి అనుగుణంగానే సీఎం రేవంత్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, గత ప్రభుత్వంలో పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని, మాయ మాటలు చెప్పి పదేళ్ళ గడిపారని రేవంత్ సర్కార్ అధికారంలో కి రాగానే మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ కృషితో పెద్ద ఎత్తున ప్రతీ అర్హునికి ఇళ్ళు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా మంజూరు చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శేఖర్, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ, వీరేశం, మల్లేష్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, రామ స్వామి, మైనారిటీ నాయకులు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన 'వందేమాతరం' గేయం స్ఫూర్తి

### మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి



తాండూరు నవంబర్ 7 (జనంసాక్షి): యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన 'వందేమాతరం' గేయం మనందరికీ స్ఫూర్తిదాయకమని మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశానుసారంగా 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వందేమాతరం గీతాన్ని మున్సిపల్ ఉద్యోగులు ఆలపించారు. సామూహికంగా ఉద్యోగులందరు గీతాన్నిఆలపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన 'వందేమాతరం' గేయం స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ చారిత్రక గేయం రచించి శుక్రవారంతో 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ దీనిని ఆలపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.యాదగిరి, మేనేజర్ నరేందర్ రెడ్డి, ఏఈలు కాజా హుస్సేన్, ఉదయ్ కుమార్, పిపిబిఓలు వంశీ, నరేష్, ప్రియా, టీఎంసీ రాజేంద్రప్రసాద్, కోఆర్డినేటర్ విశాల, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో పాదయాత్ర విజయవంతం కావాలి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్



తాండూరు నవంబర్ 7(జనంసాక్షి): అయ్యప్ప స్వామి ఆశీస్సులతో పాదయాత్ర విజయవంతం కావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు నుండి శబరిమలై వరకు పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్పమలధారణ స్వాములను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్లోళ్ల నర్సింలు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో పాదయాత్ర కొనసా గించాలన్నారు .అయ్యప్పస్వామి కృప ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నరసింహులు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీని వాస్, పెద్దేముల్ మాజీ జెడ్పిటిసి మల్లేశం, అమ్రేష్ ముదిరాజ్ అంతరం, వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుయ్యని వారి వివాహ వేడుకలో పాల్గొన్న జాగృతి మహిళా అధ్యక్షురాలు కవిత



తాండూరు నవంబర్ 7(జనంసాక్షి): బుయ్యని బ్రిజేష్ రెడ్డి వివాహ వేడుకలో పాల్గొన్న కల్వకుంట్ల కవిత నూతన వరుడిని ఆశీర్వదించారు. తాండూర్ ప్రముఖ వ్యాపార వేత్త, రాజకీయ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి(ఆర్‌బిఓఎల్ సీఈవో) కుమారుడు బ్రిజేష్ రెడ్డి వివాహ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర జాగృతి నాయకులు కల్వకుంట్ల కవిత పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కవిత బ్రిజేష్ రెడ్డి ని ఆశీర్వదించి, కి శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ లింగ్యా నాయక్





తాండూరు నవంబర్ 7(జనంసాక్షి): రైతులు దళారి బారిన పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకో వాలని జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. శుక్రవా రం తాండూర్ నియోజకవర్గం పరిధిలో వరి మరియు మొక్క జొన్న కొను గోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు రెవి న్యూ కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండాకొనుగోలు చేయాలనీ, కనీస మద్దతు ధర గ్రేడ్- ఏ రకానికి రూ.2389/- చొప్పున సన్న రకానికి రూ. 500/- బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు ఎవ్వరు కూడా దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం అందించే సౌకర్యాలను ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మోహ న్ కృష్ణ, డిఎస్ఓ సుదర్శన్, ఏఎంసి చైర్మన్ బాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవం

రాజేంద్రనగర్, నవంబర్7 (జనంసాక్షి): వందేమాతర గీత రచయిత బంకిమ్ చంద్ర చటర్జీ రాసిన దేశభక్తి గీతం "వందేమాతరం" కు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నార్సింగి పురపాలక సంఘంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయనతో పాటు మున్సిపల్ మేనేజర్ నాగేంద్రబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఈ. నరేష్, వార్డు అధికారులు పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది అందరూ కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించి దేశభక్తిని వ్యక్తం చేశారు. మణికొండ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో. వందే మాతరం కు 150 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో మేనేజర్ శ్రీధర్, డిఈఈ లు శివ సాయి, సంజయ్ లు మున్సిపాలిటీ కార్మికులు, సిబ్బంది తో కలిసి గీతాలాపన చేశారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో.... కమిషనర్ శరత్చంద్ర ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, డిఈఈ,ఏఈ, సానిటేషన్ ఇన్స్పెక్టర్, పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.





కాప్రా (జనంసాక్షి): ఉద్యమ కారుడు,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు AMC డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి చర్లపల్లి డివిజన్ వాసవి శివ నగర్ కాలనీలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ,జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బిబొంతు శ్రీదేవి యాదవ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవగ్రహ పునర్ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో

### పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద




**కుత్బుల్లాపూర్ నవంబర్ 7 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన నవగ్రహ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ల తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక మాసంలో నవగ్రహ విగ్రహ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. తరచుగా దేవాలయాలను సందర్శించుకుని పూజలను నిర్వహించడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి .మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, ఖలీల్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జయేందర్ రెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు సురేష్, రామేశ్వర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నారాయణరెడ్డి, భీమప్ప, దామోదర్ రెడ్డి, కాలనీ సీనియర్ నాయకులు కే.బి.ఆర్ ప్రసాద్, డి పోచయ్య, గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ నాయకులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, స్థానిక నాయకులు ,కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బర్తడే గిఫ్ట్

### అభిమానం చాటిన కుంచె

### కార్టూన్ చిత్రంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అశోక్





**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 7 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై గుండెల్లో దాచుకున్న అభిమానాన్ని తన కుంచెతో ఆవిష్కరించాడు. కొడంగల్ నియోజకవర్గం లో దౌల్తాబాద్ మండల పరిధిలో యాంకి గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు సున్నపు అశోక్. సీఎం తన కొడంగల్ నియోజకవర్గానికి అన్ని విధాలుగా దశ దిశ మార్చాలనే సంకల్పంతో పలు భారీ ప్రాజెక్టుల ను సాధించి ఈ కొడంగల్ ను అన్ని విధాలుగా ఆదుకుంటానని పలు వేదికలపై ఎమోషనల్ గా చెప్పినా సీఎం మాటలకూ చిత్ర రూపాన్ని ఇచ్చి అశోక్. నేడు సీఎం సార్ బర్త్డే సందర్భంగా తన అభిమాన నాయకుడి పై చిత్రలేఖనంతో జన్మదిన శుభాకాంక్షలు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి పై అభిమానం చాటుకున్నాడు అశోక్.. కొడంగల్ సంక్షేమక్షేనాన్ని అభిమాన నాయకుడికి కృతజ్ఞతలు చెప్పాలన్న సంకల్పం తోనే ఈ చిత్రాన్ని వేశానని ఈ ప్రాంతం నాయకులు నా కళా సేవను గుర్తించి ముఖ్యమంత్రి ని కల్పించాలని తెలిపారు..

## ఘనంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మేనకోడలి వివాహం



**రాజేంద్రనగర్,నవంబర్ 7 (జనంసాక్షి):** తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మేనకోడలు, నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ కుమార్తె ల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఆర్డిఓ కె. వెంకట్ రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, కాంగ్రెస్ నాయకుడు శ్రవణ్ కుమార్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలో రాజకీయ ప్రముఖులు, బంధువులు, స్నేహితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీలు మారినంత మాత్రాన నాయకులు అబద్ధాలు మాట్లాడకూడదు ప్రజలు నమ్మరూ

- రాష్ట్ర టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి
- మీర్జాగూడ సంఘటనలో మృతి చెందిన వారికి సంతాపం



**మొయినాబాద్.. నవంబర్ 7 (జనంసాక్షి) :** టిఆర్ఎస్ ప్రభుత్వ ఆంగ్లంలో అప్ప జంక్షన్ మొదలుకొని మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు అప్పట్లోనే భూమి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఇందుకు 1100 కోట్లు రైతులకు ఇవ్వడం జరిగిందని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు శుక్రవారం మొయినాబాద్ మండల కేంద్రంలో మొయినాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారి రెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన ..టిఆర్ఎస్ నాయకులతో కలిసి మీర్జాగూడ ప్రమాదంలో మృతి చెందిన వారికి టిఆర్ఎస్ పార్టీ తరఫున నాయకులత కలిసి సంతాపం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు పార్టీలు మారినకొద్దీ రోజుకు పూటకు అబద్ధాలు మాట్లాడడం మానుకోవాలని అన్నారు ఇక రోజుల్లో అబద్ధాలు ఆడితే నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఫోటోలకు ఫోజులిస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం మానుకోవాలి అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం మాయంలో నాలుగు లైన్ల రోడ్డుకు మంజూరు కావడంతో ప్రభుత్వం ద్వారా భూమి స్వాధీనం చేసుకొని క్లీన్ చేయించడం జరిగిందని తెలిపారు. కనీసం ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన రోడ్ల పై గుంతలు పూడ్చే పరిస్థితి లేకపోయిందని గుంత మూలాననే ప్రమా దం చోటు చేసుకుందని అన్నారు చెట్లు ఉండడంతోనే కోర్టులో వివాదం కారణంగా రోడ్డు పనులు ఆగిపోయాయని అన్నారు ప్రస్తుతం రోడ్డు పనులు అడ్డంకులు కలిగిన పనులు వేగవంతం చేయించే బాధ్యత ఈ ప్రభుత్వంది కాదని పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రమాదాలు జరగకముందే రోడ్డు పనులను వేగవంతం చేయించాలని ఆరోపించారు. నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వం ఉండకుండా రోడ్డు పనుల వేగవంత అనిపించితే త్వరగా పూర్తయ్యే అవకా శం ఉందని సూచించారు. టిఆర్ఎస్ నాయకులు సిఆర్ యాదవ్ ముదిగొండ రవి యాదవ్ నరోత్తం రెడ్డి మొర శ్రీనివాస్, విజయ వంతు పరమేష్ సిద్ధంజి నరసింహ సిరిగిద్ద కృష్ణారెడ్డ సురేష్ యాదవ్ శాభాద్గిరి పాల్గొన్నారు.

## దళిత వాడలో సమస్యగా ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను తొలగించాలి

- తెలంగాణ దళిత సమఖ్య రాష్ట్ర అధ్యక్షులు బిఎన్ రాంమోహన్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తుంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యంజాల్ దళిత వాడల్లో సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్, విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని దళిత సమఖ్య రాష్ట్ర అధ్యక్షులు బి.ఎన్ రాంమోహన్ తెలిపారు.గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఉండటం వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందిగా మారిందని పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా దేవర యంజాల్ దళిత వాడన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషనర్ చైర్మన్ బి.వెంకటయ్య ఇక్కడ నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారు లను అదేశాలు జారీచేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.దళిత వాడలో సమస్యలతో ప్రజలు, కాలనీ వాసులు ప్రధానంగా రోడ్డు సమస్యతో. సిసి రోడ్డు విస్తరణ మరియు మురికి కాలువలు అభివృద్ధి చేయ్యా లన్నారు. దళిత సంఘానికి కేటాయించిన అంబేద్కర్ భవనం వెంటనే వాటిని మరమత్తులు చేయించాలని కోరారు. స్థానిక విధ్యుత్ ఆధికారు లైన శామీర్ పేట్ ఏఈ రాఘవేంద్రరావు, ఏడిఈ అశోక్ రావు, జీడిమెట్ల డిఈ జాన్ పోతురాజు, ఎస్ ఈ రవికుమార్, స్థానిక తుంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి, డిప్యూటీ ఈఈ సునీత తదితరులు వెంటనే దళిత వాడల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వ హించడం జరుగుతుందని హెచ్చరించారు.

## కొడంగల్‌లో సామూహిక వందేమాతరం గీతాలాపన



**కొడంగల్ ,నవంబర్ 07 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశభక్తి గీతం వందేమాతర ప్రాముఖ్యతను గుర్తుచేసి, ప్రతి భారతీయుడు దేశప్రేమతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాల కృష్ణారెడ్డి, ఏపీఓ రాములు, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, అలాగే వివిధ గ్రామాల క్షేత్ర సహాయకులు, అటెండర్లు పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్‌జిఎఫ్ క్రికెట్ టోర్నమెంట్ కం సెలక్షన్స్



**హయత్ నగర్, నవంబరు 07 (జనంసాక్షి):** హయత్ నగర్ జోనల్ 69 వఎస్‌జిఎఫ్ క్రికెట్ అండర్ 14, అండర్ 17 బాలుర క్రికెట్ టోర్నమెంట్ కం సెలెక్షన్స్ నేటితో ముగిశాయని జోనల్ సెక్రెటరీ పిడి నిర్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు రూబీ, చంద్రమోహన్, నిర్మల పాల్గొన్నారు.

## ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో

## 150 సంవత్సరాల వందేమాతరం గీతా ఆలాపన

### భారతీయులందరినీ ఏకం చేసిన గొప్ప గీతం వందేమాతరం

### ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి

**కొడంగల్ ,నవంబర్ 07 (జనంసాక్షి):** ప్రభుత్వ డీగ్రీ కళాశాల కొడంగల్ లో వందేమాతర గీతం నేటితో 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాల మేరకు కళాశాల ఎన్. ఎస్. ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో సామూహిక వందే మాతర గీతాలాపనను నిర్వహించారు.ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ సమయంలో ప్రతి ఒక్కరిలో దేశ భక్తిని రగిల్చి, రణన్నినాదంగా ఉపయోగపడి భారతీయులందరినీ ఏకం చేసిన గొప్ప గీతం వందేమాతరం అన్నారు.భారతీయులు జరిపిన అహింసాయుత స్వాతంత్రోద్యమంలో ఇది బ్రిటిష్ వారిని గడగడలాడించిందని, భారతీయుల్లో ఎనలేని స్వాతంత్ర్య స్ఫూర్తిని నిలిపిందని తెలిపారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఆనంద మఠం అనే బెంగాలీ నవల నుండి దీనిని గ్రహించి భారత ప్రభుత్వం జాతీయ గీతంగా గుర్తించిందన్నారు. వందేమాతర జాగృత గీతం స్ఫూర్తితో విద్యార్థులు దేశ సమగ్రతకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతులలకు మద్దతు ధర అందించడమే లక్ష్యం

**చుక్కాపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**తలకొండపల్లి అక్టోబర్ 07(జనంసాక్షి):** రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీడి జోజప్పా అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ఐకేపీ (ఇందిర క్రాంతి పథకం) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎపిడి జోజప్ప,డిపిఎం నర్సింహ్మా,ఎపిఎం రామస్వామి,లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎపిడి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మి మద్దతు ధరను పొందాలని రైతులకు తెలిపారు. వడ్ల తేమ శాతం17 ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. దళారుల మోసాల నుంచి రైతులను రక్షించి,ఏ గ్రేడ్ రకానికి రూ,2389,కామన్ రకానికి రూ,2369 ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరుగుతుందని ఒక్క బ్యాగ్ 41కెజి లెక్కన కొనుగోలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు బోనస్ క్వింటాలుకు రూ,500 అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇట్టి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో డిపిఎం నర్సింహ్మా,ఎపిఎం రామస్వామి,సిసిలు దీప, శ్రీశైలం,రాములు,విజయలక్ష్మి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మల్లమ్మ,గ్రామ సంఘం అధ్యక్షురాలు శిరీష,శివజ్యోతి,వీఓఎలు స్వప్న ,విజయ, నరసింహా,రైతులు,ప్రజలు,నాయకులు,తదితరులు ఉన్నారు.

# ఆరాంఘర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు

- ప్రమాదం – ప్రయాణికుల్లో భయాందోళన



**రాజేంద్రనగర్, నవంబర్ 7(జనంసాక్షి):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. షాద్‌నగర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన డీసీఎం వాహనం ఢీకొట్టింది. ఢీకొట్టిన ప్రభావంతో బస్సు తీవ్రంగా ఊగిపడటంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఘటనలో కొంతమంది ప్రయాణికులు స్వల్ప గాయాలు పొందగా, వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంతో రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని రాకపోకలను క్రమబద్ధం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పాలసీని ప్రతి ఒక్కరు చేయించాలి

- యాచారం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మాన్యా నాయక్
- రెండు లక్షలు చెక్కు నామినీకి అందజేత




**యాచారం, అక్టోబర్ 7 (జనంసాక్షి):** ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన ద్వారా కీర్తి యాచారం ఎస్బిఐలో మొగుళ్ళవంపుకు చెందిన రేసు సువర్ణ పొదుపు లక్ష్మి మహిళా సంఘంలో సభ్యురాలుగా ఉంటూ సెప్టెంబర్ 14న మృతి చెందారు. మృతి చెందిన సువర్ణ నామినిగా రేసు అచ్యుత్ రెడ్డి ఉండడంతో ఆయనకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన ద్వారా రూ. 2 లక్షల చెక్కు మంజూర అయింది. మంజూరైన చెక్కును బ్యాంకు మేనేజర్ మాన్య నాయక్ అచ్యుత్ రెడ్డికి అందజేశారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ చెప్పారు. మృతి చెందిన రేసు సువర్ణ ఏడాదికి రూ. 436 చొప్పున చెల్లిస్తూ ఖాతాదారులుగా చేరారని చెప్పారు. ఖాతాదారులు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం యొక్క ప్రయోజనాలను పొందాలని చెప్పారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# టియుటిఎఫ్ విస్తృత కార్యవర్గ సమావేశం





**హయత్ నగర్, నవంబర్ 07 (జనంసాక్షి):** నవంబర్ 9వ తేదీ 2025 ఆదివారం ఉదయం 10 గంటలకు టియుటిఎఫ్ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం వర ంగల్ రైల్వే స్టేషన్ దగ్గర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంక టేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంక న్నలు సంయుక్త ప్రకట నలో తెలియజేశారు. కావున కార్యవర్గ సభ్యుల ందరూ ఇట్టి సమావేశా నికి సకాలంలో హాజరు కాగలరని వారు కోరారు.

# తుంకుంట, ఎంసి పల్లి మున్సిపాలిటీలల్లో ఘనంగా వందేమాతరం ఉత్సవాలు

**శామీర్ పేట్ (జనంసాక్షి):** మున్సిపాలిటీ లల్లో వందేమాతరం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తుంకుంట మున్సిపాలిటీలో మున్సిపల్ కమీషనర్ ఎంఎన్ ఆర్ జ్యోతి, ఎంసి పల్లి మున్సిపాలిటీలో కమీషనర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం 150 సంవత్సరాల వందే మాత రం ఉత్సవాలు నిర్వహించారు. ఎంసి పల్లిలో మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో మూడుచింతపల్లి మున్సిపల్ కార్యాల యంలో శుక్రవారం రోజు 150 సంవత్సరాల వందేమాతరం ఉత్సవాలు ఎస్ఎస్ఆర్ స్కూల్ విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి, ఎద్దు నాగేష్, రవీందర్, మేనేజర్లు శ్రావణ్ కుమార్, ఉష రెవెన్యూ ఆఫీసర్స్ రాజేశ్వర్ రెడ్డి గౌతమీ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్ బిల్ కలెక్టర్లు, ఎస్ఎస్ ఆర్ స్కూల్ టీచర్స్ ఇర్మయ్య గ్రామ పెద్దలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వందేమాతరానికి 150 ఏళ్లు బొంరాస్ పేట మండలంలోని పాఠశాలల్లో గీతాలాపన



**బొంరాస్ పేట,నవంబర్ 7(జనంసాక్షీ):** మండల పరిధిలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో వందేమాతర గీతం రచించి 150 ఏళ్లు గడిచిన సందర్భంగా విద్యార్థులతో గీతాలాపన చేయించారు. మండల పరిధిలోని ఏర్పుమళ్ళ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులు వినూత్న రీతిలో 150 ఆకృతిలో కూర్చుని అబ్బురపరిచారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుండే దేశభక్తిని అలవర్చుకోవాలని పలువురు ఉపాధ్యాయులు సూచించారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు మోత్కూర్

**జడ్.పి.హెచ్.ఎస్ బాలిక ఎంపిక**




**దోమ అక్టోబర్ 07 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకి చెందిన పదవ తరగతి విద్యార్థి ని పి. శ్రావణి రాష్ట్ర స్థాయి కబడ్డీ (యూ17) పోటీలకు ఎంపిక కావడం జరిగింది. నవంబర్ 8 నుంచి 10 వరకు జరిగే భద్రాది కొత్తగూడెం జిల్లాలో జరగనున్న ఈ క్రీడల్లో ఆమె పాఠశాలకు ప్రాతినిధ్యం వహించనుంది. మండల, జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన శ్రావణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వర్, పిఈటి, నరసింహులు గౌడ్ , మరియు ఉపాధ్యాయుల బృందం, అభినందించారు.

# బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.7 లక్షల ఆర్థిక సాయం



**చేవెళ్ల, నవంబర్ 07 (జనంసాక్షి):** చేవెళ్ల మండల మీర్జాగూడ బస్సు ప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ప్రభుత్వ ధర్మమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. ఈ నెల 3వ తేదీన జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా షెడం తాలూకా బానూర్ గ్రామానికి చెందిన నాగమణి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేసింది. శుక్రవారం చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యాదయ్య బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రాణం కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాలేకపో యినా వారి కుటుంబానికి అండగా ఉండేలా ప్రభుత్వం సానుభూతి సూచకంగా సహాయం అందించిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే యాద య్య బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అర్డీఓ చంద్రకళ, తహశీల్దార్ కృష్ణయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, మర్పల్లి కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# ముదిరాజ్ కుటుంబాలకు అండగా ఉంటా

**సంఘం గ్రామ అధ్యక్షుడు చంద్రశేఖర్ ముదిరాజ్**



**దోమ నవంబర్ 07 (జనంసాక్షి):** ముదిరాజ్ కుటుంబాలకు అండగా ఉంటానని సంఘం గ్రామ అధ్యక్షుడు చంద్రశేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన బోయిని వెంకటయ్య ముదిరాజ్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఆయన ముదిరాజ్ సంఘం నేతలతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 9వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్, ముదిరాజ్ సంఘం ప్రధానకార్యదర్శి యాదయ్య ముదిరాజ్, సంఘం నేతలు బోయిని జంగయ్య, మడుగు నర్సిములు, బోయిని కృష్ణయ్య, గుడిసె బాబు, మడుగు వెంకటయ్య, బుగ్గయ్య, గోపాల్, శ్రీనివాస్, గుడిసె రాములు, ఆంజనేయులు, పెంటయ్య, పుల్లయ్య, మొగులయ్య, పాల్గొన్నారు.

# సీఎంకు 'మెట్టు' స్పెషల్ గిఫ్ట్




**హైదరాబాద్ (జనంసాక్షి) :** నేడు సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్ వినూత్న రీతిలో బర్త్ డే గిఫ్ట్ ఇచ్చారు. సృజనాత్మకంగా శుభాకాంక్షలు తెలిపిన సాయికుమార్.. 57 ఏండ్ల సీఎం రేవంత్‌రెడ్డికి 57 కిలోల సన్నబి య్యంతో చిత్రపటం వేయించారు. పేదల కోసం తెచ్చిన సన్నబియ్యం పథకాన్ని గుర్తుచేసేలా సీఎంకి పుట్టినరోజు కానుక పంపించారు. పేదోడికి కడుపు నిండా సన్నబియ్యంతో అన్నం పెడుతున్న రేవంత్ రెడ్డికి సన్నబి య్యంతో చిత్రపటాన్ని చేయించడం ఆయనక ిచ్చే గౌరవమని ఈ సందర్భంగా మెట్టుసా యికుమార్ కృతజ్ఞత చాటారు. బడుగు జీవుల కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న ఆయ న.. వందేళ్లు సుఖశాంతులతో వర్ధిల్లాలని మెట్టు సాయికుమార్ ఆకాంక్షించారు.

# బెంగాల్-తెలంగాణ సంస్కృతుల, కళాత్మక, చారిత్రక, అనుబంధాల పై సెమినార్




**హయత్ నగర్, నవంబర్ 07 (జనంసాక్షి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బెంగాల్–తెలంగాణ సంస్కృతుల, కళాత్మక, చారిత్రక, అనుబంధాల పై సెమినార్ఆదేశాల మేరకు "వందే మాతరం" రచనకు 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా హయత్‌నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు ఆధ్వర్యం లో "వందే మాతరం" సామూహిక గానాన్ని నిర్వహించారు. అధ్యాపకులు, నిర్వాహక సిబ్బంది, విద్యార్థులు దేశభక్తి భావంతో పాల్గొన్నారు. ఈ గానం ద్వారా బంకిమ్ చంద్ర చట్టర్జీ జాతీయ సాహిత్య వారసత్వాన్ని గౌరవించారు. కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యం లో రబీంద్ర భారతి యూనివర్సిటీ కోల్‌కతా కు చెందిన ప్రొ. హితేంద్ర కుమార్ పటేల్, సిధో కాన్హో బిర్షా యూనివర్సిటీ, చెందిన డా. నందితా బెనర్జీ లు మాట్లాడుతూ " బెంగాల్–తెలంగాణ సంస్కృతుల మధ్య ఉన్న కళాత్మక, చారిత్రక, మానసిక అనుబంధాలు" అనే అంశం పై ప్రత్యేక ఉపన్యాసం చేశారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు కూడా అందించారు. కళాశాల కొత్త భవనాన్ని సందర్శించిన అతిథులు, ప్రిన్సిపల్ అధ్యాపకుల కృషిని వారు ప్రశంసించారు. విద్య సేవ రత్న, విద్యాభిమాని, ఉపాధ్యాయుడు నక్క శ్రీనివాస్ యాదవ్ అతిథులను ఘనంగా సన్మానించి, భగవద్గీత అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులు, నిర్వాహక సిబ్బంది, విద్యార్థులు, అతిథులు నక్క శ్రీనివాస్ యాదవ్ కి చరిత్ర విభాగం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చరిత్ర విభాగ అధ్యాపకులు ప్రొ. గంగాధర్, ప్రొ. నాగేంద్ర, డాక్టర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# విధుల పట్ల నిర్లక్ష్యత వహించరాదు

• కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, నవంబర్ 07 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్లోని అరుణోదయ కాలనీలో పారిశుద్ధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను పట్ల నిర్లక్ష్యత వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, శుభ్రత కోసం ప్రతి కార్మికుడు తన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలని వారు సూచించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, పారిశుద్ధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో స్ఫూర్తిని రగిలించిన గీతం

- వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తి
- ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో పురవీధుల గుండా జాతీయ పతాకం ర్యాలీ



**తలకొండపల్లి అక్టోబర్ 07(జనంసాక్షి):** వందేమాతరం గీతం భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తిదాయకమైన జాతీయ గీతం అని, భారతీయుల హృదయాల్లో దేశం పట్ల ప్రేమను రగిలించే ఉద్యమ నినాదం వందేమాతరం అని తలకొండపల్లి ఫ్రెండ్స్ యువజన సంఘ ం సభ్యులు అన్నారు.శుక్రవారం వందేమాతరం జాతీయగీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తలకొండపల్లిలోని పాఠశాల విద్యార్థులు,స్థానిక నాయకులు,ఫ్రెండ్స్ యూత్ సభ్యులు,ఉదయం 10 గంటలకు జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం అతిపెద్ద జాతీయ పతాకాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ..వందేమాతరం జాతీయగీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవంబర్ 7 నుండి వచ్చే నవంబర్ 2026 వరకు సంవత్సరం పొడుగునా స్మారక కార్యక్రమాల ద్వారా వందేమాతరం 150 వసంతాల ఉత్సవాలను జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.వందేమాతరం జాతీయ గీతాన్ని బంకిమ్ చంద్ర చాటర్జీ 1875 లో రాసినట్లు పేర్కొన్నారు. వందేమాతరం అంటే మాతృభూమికి వందనం అని అర్థం. వందేమాతరం నినాదం బ్రిటిష్ పాలనకు వ్యతిరేక పోరాటంలో స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో ఒక స్ఫూర్తి నినాదంగా నిలిచిందని తెలిపారు. 1950లో భారత రాజ్యాంగ సభ వందేమాతరంన్ని జాతీయగీతంగా గుర్తించిందన్నారు.ఈ కార్యక్రమం లో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు యాదయ్య,ఉపాధ్యక్షులు గిరిందర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు మల్లేష్, పంచాయతీ కార్యదర్శి సత్యం,సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్,నాయకులు మోహన్ రెడ్డి,భాజపా మండల అధ్యక్షులు రవి గౌడ్,మల్లేష్,పద్మ అనిల్,కోటీశ్వర్,దశరథం,రమేష్,పోతుగంటి గణేష్, విద్యార్థులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో సామూహిక గీతాలాపన

## ఉట్టిపడిన జాతీయభావం



**శేరిలింగంపల్లి, నవంబర్ 07 (జనంసాక్షి) :** వందేమాతర గీతం ఆవిష్కృతమై 150 సంవత్సరాలు గడిచినందున శుక్రవారం సైబరాబాద్ పోలీ స్ కమిష నరేట్ పరిధిలో వందేమాతర గీతం ఆలాపన మార్మోగింది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో కమిషనరేట్ పరిధి వివిధ స్థాయి అధికారులు వందేమాతర గీతాన్ని రాగయుక్తంగా ఆలపి ంచి జాతీయ భావం, దేశభక్తి ప్రతిబింబించేలా చేయడం గమనార్హం. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉదయం 10 గంటలకు పోలీసు అధికారులు, సిబ్బం ది వందేమాతరం గేయాన్ని సామూహికంగా ఆలపించారు. సైబరాబాద్ సిఏఆ ర్ హెడ్‌క్వార్టర్స్ ఏడిసిపి జె.ఎస్.కె. షామీర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్, సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్ పోలీస్ సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది 'వందేమాతరం' గీతాన్ని ఆలపిం చి, జాతీయ గీతానికి ఉన్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో ఈ గీతం ప్రేరణగా నిలిచిన విధానాన్ని, దేశ ఐక్యతను బలోపేతం చేసే స్ఫూర్తిని సీనియర్ అధికారులు సిబ్బందికి వివరించారు.

## వందేమాతరం 150 ఏళ్ల జ్ఞాపకాలతో

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దేశభక్తి వేడుకలు

కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్ నగర్, నవంబర్ 07 (జనంసాక్షి):** భారతదేశ చరిత్రలో చిరస్మర ణీయమైన ఘట్టాలలో ఒకటైన వందేమాతరం జాతీయ గేయం 150 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మన్సూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. విద్యార్థులతో చరిత్రలో వందేమాతరం గేయానికి ఉన్న ప్రాధాన్యత, దేశ స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలు గురించి హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ భారతదేశం స్వేచ్ఛను పొందడంలో వందేమాతరం గీతం మానవ హృద యాల్లో జ్వాలలు రగిలించిందని వారు అన్నారు. ఆ గేయం ప్రతి భారతీ యుడికి దేశభక్తికి నిదర్శనమని, విద్యార్థులు ఆ త్యాగాలను గుర్తు చేసుకుంటూ దేశానికి సేవ చేసే దిశగా ముందుకు సాగాలని వారు తెలిపారు. పాఠశాల అభివృద్ధి విషయాన్నీ ప్రస్తావిస్తూ, మన్సూరాబాద్ ఉన్నత పాఠశాల విద్యార్థు లకు సుమారు 9.00 లక్షల రూపాయల మౌలిక సదుపాయాలు అందిం చామని విద్యార్థుల అభ్యాసానికి మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని వారు తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, గౌరవం అనే మూడు విలువలను జీవితంలో పాటిస్తేనే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చుని వారు చెప్పారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగి రి, ఉపాధ్యాయులు రామలింగం, బిజెపి నాయకులు హరీష్ రెడ్డి, ఆదినారా యణ రెడ్డి, నాంపల్లి శంకరయ్య, జగన్, శ్రీధర్ గౌడ్, విజయ్ కుమార్, మంగ, కవిత, నవీన్, వెంకట్, చంద్రశేఖర్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.